క్లుప్తంగా

ఎడపల్లి ఎంఈవోగా శివలింగ్ గాలప్ప



ఎడపల్లి(బోధన్): ఎడపల్లి విద్యాశాఖ అధికారిగా శివలింగ్ గాలప్పను నియమిస్తూ శనివారం డీఈవో అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని కుర్నాపల్లిలో హెడ్‌మాస్టర్‌గా ఆయన పని చేస్తున్నారు. తనపై నమ్మకంతో విద్యాశాఖ మండల అధికారిగా నియమించినందుకు డీఈవోకు కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన



బాల్కొండ : బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంఈవో రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజారోహణం

మాక్లూర్ : మండలంలోని అడవి మామిడిపల్లి శివారులో గల అపురూప వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు రెండవ రోజు శనివారం వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు కుమార స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పల్లకీ సేవ చేశారు. యాగశాల ప్రవేశం చేసి యజ్ఞం చేశారు. అనంతరం ఆలయం ఎదుట ధ్వజారోహణం చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్ పర్సన్ అమృతలత, నరేందర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు రమా, ప్రభ, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్లు, ఎస్సీ కాలనీలను బాగు చేసుకుందాం



రెంజల్(బోధన్): వ్యవసాయ రహదారులు, ఎస్సీ కాలనీలను ముందుగా బాగు చేసుకుందామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ పేర్కొన్నారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కూనేపల్లి, బాగేపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సమస్యల పై చర్చించి వారు ప్రతిపాదించిన పనుల వివరాలను నమోదు చేసుకున్నారు. నాయకులు సాయరెడ్డి,ధనుంజయ్, జావీద్, సాయిబాబగౌడ్, చుంచుల రాములు, సాయిలు, రొడ్డ లింగం, ఒడ్డెక్క మోహన్, సురేందర్‌గౌడ్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

రుద్రూర్: రుద్రూర్ మండల కేంద్రంలో శుక్రవారం నాలుగు తర్పల మున్నూరు కాపు సంఘ సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా పత్తి రాము, ప్రధాన కార్యదర్శిగా ఇందూర్ కార్తీక్, కోశాధికారిగా పార్వతి శేఖర్, ఉపాధ్యక్షుడిగా అడ్ప సాయిలు, కర్క అశోక్, కొప్పర్గా గంగాధర్, జల్లపురం సాయికుమార్, సహాయ కార్యదర్శులుగా అడ్ప శంకర్, ఉప్పు గంగాధర్, ఇందూర్ తులసీరామ్, జల్లపురం సాయిలును ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా ఇందూర్ చంద్రశేఖర్, దుర్కి సాయన్న, పత్తి లక్ష్మణ్, కొట్న లక్ష్మణ్, జక్కు నర్సింలు, తోట్ల గంగారాం, నాగం అశోక్, చంద రవికుమార్, కాసుల శ్రీనివాస్, జల్లాపురం నడిపి సాయిలుతో పాటు 19 మంది డైరెక్టర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు వివరించారు.

సంపూర్ణ ఆరోగ్యంతోనే పేదరిక నిర్మూలన

కమ్మర్‌పల్లి: మహిళా సంఘాల సభ్యులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే పేదరిక నిర్మూలన లక్ష్యం సాధ్యమవుతుందని ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్ పేర్కొన్నారు. శనివారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆరోగ్యం, పోషణ అనే అంశంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటారని, ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే వ్యాధులపై ఖర్చులు పెట్టడం ఉండదన్నారు. మహిళల్లో రక్తహీనత అధికంగా ఉన్నందున బెల్లం నువ్వులు, పల్లీపట్టీలను తీసుకోవాలని సూచించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు రోజారాణి, సీసీలు భలేరావు రవికుమార్, వర్థం శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, పీరియా, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

తగ్గుతున్న కుడుగుంట్ల చెరువు నీటిమట్టం

- హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఈఏడాది చెరువులోకి చేరని నీరు
- ఆందోళనలో రైతులు



పగిలిపోయిన ఎత్తిపోతల పైప్



కమ్మర్‌పల్లి కుడుగుంట్ల చెరువులో తగ్గిన నీటి మట్టం

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని కుడుగుంట్ల చెరువులో నీటిమట్టం తగ్గుతోంది. వేసవికి ముందే తగ్గుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కుడుగుంట్ల చెరువుకు ప్రతిఏటా హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు విడుదల చేసి నింపుతారు. ఈసారి రెండు మూడు సార్లు నీటి విడుదల చేపట్టినా పైప్‌లైన్ పగిలి పోవడం, లీకేజీలతో నీరు చెరువులోకి చేరలేదు. దీంతో చెరువు నీటి మట్టం వేగంగా తగ్గుతోంది. సమీపంలోని వ్యవసాయ బోరుబావుల్లో భూగర్భ జలాలు ఇంకిపోతుండటంతో చెరువు పరిధిలోని పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొంది.

ఎత్తిపోతల పథకం నీటి విడుదలకు ఆటంకాలు..

చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకం నీటి విడుదలకు తరచూ ఆటంకాలు ఎదురవుతున్నాయి. మోర్తాడ్ మండలం షెట్‌పల్లిలోని పంప్‌హౌస్ నుంచి కమ్మర్‌పల్లి డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు ఈసారి మూడు సార్లు నీటి విడుదల చేపట్టారు. పాలెం వద్ద పైప్‌లైన్ పగిలిపోవడంతో నీటి సరఫరా నిలిపివేశారు. వారం రోజుల క్రితం కమ్మర్‌పల్లి డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు నీటి విడుదల చేయగా మోర్తాడ్ వరద కాలువ వద్ద పైప్‌లైన్‌కు భారీ లీకేజీ ఏర్పడడంతో నీటి సరఫరాకు బ్రేక్ పడింది. వారం రోజులు గడిచినా పైప్‌లైన్‌కు ఇంకా మరమ్మతులు పూర్తి చేయలేదు. కొన్నిసార్లు నీటి విడుదల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కూడా నీటి విడుదల ఆగింది. ఈక్రమంలో చెరువులోకి ఈసారి ఎత్తిపోతల నీరు చేరలేదు. చెరువు నిండకపోవడంతో ఆయకట్టు పరిధిలోని పంటలకు నీరందే పరిస్థితి లేదు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

చెరువు పరిధిలో 150 వ్యవసాయ బోర్లు, 200 ఎకరాల్లో సాగు

కుడుగుంట్ల చెరువు పరిధిలో 150 వ్యవసాయ బోరుబావులు ఉండగా, 200 ఎకరాలకు పైగా పంటలు సాగవుతున్నాయి. చెరువులో నీరు సమృద్ధిగా ఉంటే సమీపంలోని బోరు బావుల నుంచి నీరు ఎత్తిపోస్తాయి. గడిచిన మూడు వారాల్లోనే చెరువులో నీటిమట్టం వేగంగా తగ్గిపోయిందని రైతులు తెలిపారు. చెరువు నీటి ఆధారంగా సాగవుతున్న పొలాలు నీరందక బీటలు వారుతున్నాయి. పైప్‌లైన్ మరమ్మతులు వెంటనే చేపట్టి ఎత్తిపోతల పథకం నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

చెరువులోకి నీరు విడుదల చేయాలి



చెరువులో నీరు లేకపోవడంతో బోరుబావుల్లో నీరు పోయడం లేదు. పొలాలకు నీరు అందక బీటలు వారుతున్నాయి. అధికారులు అలసత్వం వీడి పైప్‌లైన్ మరమ్మతు పనులు వెంటనే చేపట్టి చెరువులోకి నీరు విడుదల చేయాలి. – గడ్డం రాజేశ్వర్, రైతు, కమ్మర్‌పల్లి

పైపు రాగానే మరమ్మతులు చేపడతాం

ఈఏటా నీటి విడుదల ప్రారంభం నుంచి పైప్ పగిలి పోయింది దీంతో లీకేజీలు ఏర్పడడంతో లిఫ్ట్ నీరు కుడుగుంట్ల చెరువును చేరలేదు. ఎంఎస్ పైప్ కోసం ఆర్డర్ పెట్టాం. హైదరాబాద్ నుంచి రాగానే జాయింట్ చేసి మరమ్మతులు చేపట్టి నీటి విడుదల చేపడతాం. – త్రిహుల్, ఏఈ, ఎత్తిపోతల పథకం

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న జన్నారపు రాజేశ్వర్

ఆర్మూర్‌టౌన్ : పెండింగ్‌లో ఉన్న రూ.8,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో పీడీఎస్‌యూ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు పూర్తయిన సర్టిఫికెట్లు కాలేజీలోనే ఉన్నాయన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే, వేలాది మంది విద్యార్థులతో 'చలో హైదరాబాద్' కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యాక్రమంలో ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి హుస్సేన్, నాయకులు రాహుల్, కళ్యాణ్, పవన్, సాయి, రహమాన్, నిశాంత్, అక్షయ్, రిషి తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో శనివారం ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఐడీసీఎంఎస్ మేనేజర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే కందులు విక్రయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న క్వింటాల్‌కు రూ.7,550 మద్దతు ధరను పొందాలన్నారు. ఈకార్యాక్రమంలో ఏబీఎం చిన్నా, జయప్రకాష్, సిబ్బంది శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించాలి



అంక్సాపూర్ హైస్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు

వేల్పూర్: ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించాలని భీమ్‌గల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో స్వర్ణలత పేర్కొన్నారు. వేల్పూర్ మండలం అంక్సాపూర్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆడ పిల్లల లింగనిష్పత్తిని పెంచాలని, శిశు భ్రూణ హత్యలు ఆపాలని తెలిపారు. బేటీ బచావో,బేటీ పడావో పది సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, బాలల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషారాణి, సౌమ్య, స్రవంతి, సునీత, అంక్సాపూర్ హెచ్‌ఎం మల్లీశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

మాక్లూర్: మండలంలోని కొత్తపల్లిలో శనివారం ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో పశువులు మేకలకు మండల పశువైద్యాధికారి ఉమా సహేర్ పరీక్షలు చేశారు. టీకాలు వేశారు. వీఎల్‌వో వినిత, జేవీవో కల్యాణి, సిబ్బంది పాషా, శ్యామల, పుష్ప, గంగాధర్, సుధీర్, మహేశ్వరీ పాల్గొన్నారు.

సంక్షిప్తం

పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని దేశాయి బీడీ సెంటర్ వద్ద తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) ఆధ్వర్యంలో కర్నాటి యాదగిరి సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తన్న మాట్లాడుతూ ఈనెల 17న జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సంతాప సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకులు అరవింద్, తూర్పాటి శ్రీనివాస్, ఎస్.నిఖిల్, భద్రయ్య, రాజ్‌కుమార్, రాధా, వాణి, గంగాధర్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంథా ఆధ్వర్యంలో కళాకారులకు శిక్షణ

ఆర్మూర్: ఈ నెల 17వ తేదీన జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధి ఆడిటోరియంలో నిర్వహించనున్న కర్నాటి యాదగిరి సంతాప సభను విజయవంతం చేయడానికి కళాకారులకు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు శిక్షణనిచ్చారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో శనివారం ఈ శిక్షణ తరగతులు కొనసాగాయి. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉపాధ్యక్షుడు గంగాధర్, జిల్లా నాయకులు గోదావరి, దామోదర్, సత్తెవ్వ, అనిల్, అశోక్, అరవింద్, మమత, తదితరులున్నారు.

టై, బెల్టుల వితరణ

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో టై, బెల్టులతో పాటు ఐడీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మోహన్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గట్టు సాయి కుమార్, రాజశేఖర్, ముత్తన్న, రాజు, బీ శ్రీకాంత్, సురేష్, కే శ్రీకాంత్, భోజన్న, రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 23న చిట్టాపూర్‌లో జాబ్‌మేళా

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో వసంత ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 23న మహిళలకు ఉద్యోగా కల్పన కోసం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పారిశ్రామికవేత్త దయానంద్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లో తన కంపెనీలో పని చేయుట కోసం మహిళల ఉద్యోగులు అవసరమన్నారు. స్థానిక మహిళలకు ఉద్యోగం కల్పించాలనే లక్ష్యంతో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీడీసీ నూతన కార్యవర్గం ఎన్నిక

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్ (దుబ్బా) గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెనుగొండ హన్మంత్, ఉపాధ్యక్షుడిగా ఎండీ హమీద్, ప్రధాన కార్యదర్శిగా మల్లమర్రి రాములు, కోశాధికారిగా గంగాధర్‌లు ఏకగ్రీవమయ్యారు. గ్రామాభివృద్ధికోసం తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ..

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంతో విద్యార్థులకు ఉచితంగా సరాఫరా చేసిన దుప్పట్లను శనివారం ప్రత్యేకాధికారిణి వినోద పంపిణీ చేశారు.అంతకుముందు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐకేపీ కార్యాలయం, జూనియర్ కళాశాలలో శనివారం ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఫౌండేషన్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అఖిల, ఫెసిలిటేటర్ చింత శ్రీనివాస్‌లు పొదుపు, ప్రభుత్వ పథకాలు, జీవిత బీమా, సైబర్ క్రైమ్ మోసాలను వివరించారు. కేంద్ర పథకాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం సాయన్న తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నూతన కార్యవర్గం ..

కమ్మర్‌పల్లి: మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా చౌట్‌పల్లికి చెందిన వుత్కం గంగాధర్‌గౌడ్ ఎన్నికయ్యారు. శనివారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా యాగండ్ల కిషన్‌గౌడ్(కమ్మర్‌పల్లి), సదాశివగౌడ్(ఉప్లూర్), ప్రధాన కార్యదర్శిగా నేరేళ్ల రమేష్‌గౌడ్(నర్సాపూర్), కార్యదర్శులుగా మండపల్లి మహేందర్‌గౌడ్, పొన్నం రాజగంగారాంగౌడ్, మేళ్ల వెంకట్‌గౌడ్, కోశాధికారిగా అల్లకొండ సంజీవ్‌గౌడ్, సలహాదారులుగా ఈ.గంగాధర్‌గౌడ్, అంజాగౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేగాం యాదాగౌడ్, డివిజన్ అధ్యక్షుడు రామాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుభాష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

రెంజల్/నవీపేట్: క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని బినోల సహకార సంఘం చైర్మెన్ మగ్గరి హన్మాండ్లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహాశివరాత్రి సందర్భంగా ఆరు సంవత్సరాల నుంచి గ్రామంలో క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులతో కలిసి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధ్యాగ సరీన్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ధర్మ భిక్షం జయంతి అధికారికంగా నిర్వహించాలి

రుద్రూర్: బొమ్మ గాని ధర్మభిక్షం జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో గీత కార్మికుడు ధర్మభిక్షం 103వ జయంతిని శనివారం నిర్వహించారు.

ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ కమిషనర్

బోధన్‌రూరల్ : పట్టణంలోని మారుతి మందిర్‌లో బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని హనుమాన్ విగ్రహానికి అర్చకులు ప్రవీణ్‌మహరాజ్ ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గుండెటి శంకర్, ఈవో రాములు, ఆలయ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

యువకులు సెల్‌ఫోన్‌లు వీడి మైదానంలోకి రావాలి

బోధన్‌టౌన్(బోధన్): యువకులు, విద్యార్థులు సెల్‌ఫోన్‌ను వీడి మైదానంలో ఆటలు ఆడాలని విద్యావికాస్ కళాశాల డైరెక్టర్ వై. శ్రీనివాస్‌రావ్, ఇందూర్, మెదక్ విభాగ్‌ల సంఘటన మంత్రి రాజాసాగర్‌లు అన్నారు. మూడు రోజుల పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో విజేతలకు శనివారం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇందూర్ జిల్లా ప్రముఖ్ తలాండే ఈశ్వర్, విభాగ్ కన్వీనర్ ఖైది శశిధర్, జిల్లా కన్వీనర్ దర్శనం ప్రవీణ్‌కుమార్, పట్టణ నగర కార్యదర్శి కునాల్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంజయ్, కార్యకర్తలు రవితేజ, వెంకట్ రెడ్డి, వినయ్, నరసింహ, మనోజ్‌లు పాల్గొన్నారు.

విద్యతోనే మంచి భవిష్యత్తు

బోధన్‌టౌన్(బోధన్): విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ కళ్యాణ్ చక్రధర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆజాంగంజ్‌లో గల విజయ సాయి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి వైద్యులు హాజరై మాట్లాడారు. ఈఏడాది పదిలో 585 మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 15 వేల నగదు బహుమతిని అందజేస్తానన్నారు. విద్యార్థుల డాన్సులు అలరించాయి.

ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



రెంజల్ మౌలాలితండా గ్రామంలో వేడుకలను నిర్వహిస్తున్న బంజార ప్రతినిధులు



వర్ని మండల కేంద్రంలో భోగ్ బండార్ నిర్వహిస్తున్న గిరిజనులు

రెంజల్/నవీపేట్/వర్ని/కమ్మర్‌పల్లి : సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతిని గిరిజనులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. రెంజల్, నవీపేట్ మండలాల్లో, ఉమ్మడి వర్ని మండలంలో, కమ్మర్‌పల్లి మండలం బిలియానాయక్ తండా, కోటగిరి మండలం దేవునిగుట్టతండా, పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం, రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్ ఫారంలో జగదాంబమాత, సేవాలాల్ మహరాజ్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలాల్లోని గిరిజన గ్రామాలు, తండాల్లోని ఆలయాల వద్ద భోగ్ బండార్‌ను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సహపంక్తి భోజనాలు చేశారు.



నవీపేట్ ఎల్‌కే ఫారం తండాలో..



రుద్రూర్: దేవుని గుట్ట తండాలో ..

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



చిట్టాపూర్‌లో ప్రతిజ్ఞచేస్తున్న విద్యార్థులు

పెర్కిట్(ఆర్మూర్)/బాల్కొండ/కమ్మర్‌పల్లి : రోడ్డు భద్రత వారోత్సవాలపై పలు పాఠశాలల్లో శనివారం అవగాహన కల్పించారు.ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాల్కొండ మండలంలో చిట్టాపూర్, శ్రీరాంపూర్, బాల్కొండ ఉన్నత పాఠశాలల్లో, కమ్మర్‌పల్లి మండలంలోని కోనాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా రహదారుల కూడలిలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాజేశ్వర్, హెచ్‌ఎంలు శ్రీనివాస్, రామ్‌ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాలు సంస్కృతికి నిదర్శనం



జన్నెపల్లిలోని శివాలయంలో మాట్లాడుతున్న మాధవానంద సరస్వతి స్వామీజీ

రెంజల్/నవీపేట్: సనాతన హైందవ ధర్మానికి, సంస్కృతికి ఆలయాలు నిదర్శనమని రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ పేర్కొన్నారు. నవీపేట్ మండలం జన్నెపల్లిలోని పురాతన శివాలయం జీర్ణోద్ధరణ పనులను మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావ్ అద్వర్యంలో నిర్వహిస్తున్నారు. శనివారం ఆలయ జీర్ణోద్ధరణ పనులను పీఠాధిపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలను సంరక్షించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రచ్చ సుదర్శన్‌తో పాటు పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ రావ్‌ను గ్రామస్తులు సన్మానించారు.

ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

ఆర్మూర్‌టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. పట్టణంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి కార్యాలయంలో శనివారం కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న వాగ్దానాలు అమలు కాలేవన్నారు. ఈనెల 20న నిర్వహించే 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నాయకులు సూర్య శివాజీ, అబ్దుల్, బాలయ్య, ప్రిన్స్, హుస్సేన్, అజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – నిదురించు జహాపనా(తెలుగు)-12.55; లైలా (తెలుగు)- 3.30 9.00; బ్రహ్మానందం(తెలుగు)-6.10; ఛావా(హిందీ)-9.15
- స్క్రీన్-2 – కెప్టెన్ అమెరికా - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
- స్క్రీన్-3– లైలా (తెలుగు) -10.00, 1.10, 4.20, 7.30, 10.40
- స్క్రీన్-4 తండేల్(తెలుగు) - 10.00, 1.05, 4.10, 7.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఛావా (హిందీ)-11.00 1.45 4.40 7.35 10.30
- స్క్రీన్-2 లైలా - 1.30, 7.30
- స్క్రీన్-3 బ్రహ్మానందం (తెలుగు)-11.00, 1.40, 4.30, 7.20, 10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 కెప్టెన్ అమెరికా - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
- స్క్రీన్-2 ఛావా (హిందీ) - 10.05 1.15 4.25 7.35 10.45
- స్క్రీన్-3 తండేల్ (హిందీ) - 10.15; నిదురించు జహాపన - 1.00, 7.20; ఛావా (హిందీ) - 4.05, 10.25
- స్క్రీన్ -4 తల (తెలుగు) - 10.00, 7.10; సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 1.15, 10.25; బ్రహ్మానందం (తెలుగు) - 4.00

- లలితామహల్ తండేల్(తెలుగు)-11.00, 2.00, 6.00, 10.00
- దేవి లైలా (తెలుగు) - 11.00, 2.00, 6.00, 10.00
- నటరాజ్ ఛావా (హిందీ)-11.00, 2.00, 6.00, 10.00
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,300	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	82,230		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	120
స్కిన్‌లెస్	220	మటన్	800